సాహితీ
ఇతర రాష్ట్రాలు, ప్రపంచ దేశాల ముఖ్యమైన పరిణామాలు
సామాజిక, ఆర్థిక, రాజకీయ పుస్తక సమీక్షలు
ప్రతి ఆదివారం 'వార్త' మెయిన్‌లో ఒక పూర్తి పేజీ
epaper.vaartha.com WWW.VAARTHA.COM

తెలుగు జాతీయ దినపత్రిక
# వార్త

వార్త న్యూస్ యాప్
డౌన్లోడ్ చేసుకోండి
DOWNLOAD
: fb.com/vaartha Digital

Published from Vijayawada, Hyderabad, Visakhapatnam, Rajahmundry, Guntur, Nizamabad, Ongole, Warangal, Tirupathi, Kadapa, Kurnool, Anantapur, Karimnagar, Mahabubnagar, Khammam, Nellore, Nalgonda, Tadepalligudem, Srikakulam
02-09-2025,మంగళవారం

## ఎమ్మెల్సీ కవితపై సస్పెన్షన్, పార్టీ కఠిన నిర్ణయం



**హైదరాబాద్,సెప్టెంబర్02:** బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవితపై పార్టీ అధినాయకత్వం కఠిన చర్యలకు సిద్ధమవుతున్నట్లు సమాచారం. సొంత పార్టీ సీనియర్ నేతలు హరీశ్ రావు,సంతోష్ కుమార్‌లపై ఆమె చేసిన వివాదాస్పద వ్యాఖ్యలను తీవ్రంగా పరిగణించిన అధినేత కేసీఆర్, ఆమెను పార్టీ నుంచి సస్పెండ్ చేసే దిశగా ఆలోచన చేస్తున్నట్లు పార్టీవర్గాల్లో చర్చ జరుగుతోంది.ఒకటి రెండు రోజుల్లో ఈ విషయంపై అధికారిక ప్రకటన వచ్చే అవకాశం ఉందని తెలుస్తోంది.కవిత వ్యాఖ్యలపై పార్టీలో అసంతృప్తి కవిత మీడియా సమావేశం తర్వాత కేసీఆర్ తన ఎర్రవల్లి ఫామ్‌హౌస్‌లో పార్టీ ముఖ్య నేతలతో అత్యవసర సమావేశం నిర్వహించారు.ఈ భేటీలో కేటీఆర్ సహా పలువురు సీనియర్ నేతలు పాల్గొన్నారు.కవితను పార్టీలో కొనసాగిస్తే ప్రతిపక్షాలకు ఆయుధమిచ్చినట్లవుతుందని,ఇది పార్టీకి తీవ్ర నష్టం కలిగిస్తుందని మెజారిటీ నేతలు కేసీఆర్‌కు సూచించినట్లు సమాచారం.ఆమెపై చర్యలు తీసుకోకపోతే భవిష్యత్తులో మరిన్ని సమస్యలు ఎదురవుతాయని వారు అభిప్రాయపడ్డారు.పార్టీలో కవితను దూరం చేసే చర్యలు ఈ పరిణామాల నేపథ్యంలో పార్టీయంత్రాంగం కవితను దూరం>>2

## రాష్ట్రానికి 1.09 లక్షల మెట్రిక్ టన్నుల సరఫరా



.ఆగస్టు 30 నుంచి సెప్టెంబరు 7 వరకూ సరఫరాకు చర్యలు తీసుకున్నట్లు చెప్పారు.

.ఈ సీజన్‌కు 6.22 లక్షల మెట్రిక్ టన్నుల యూరియా కేటాయించబడింది.

.వ్యవసాయశాఖ డైరెక్టర్ ఢిల్లీరావు తెలిపారు.

**విజయవాడ,సెప్టెంబర్02:**రాష్ట్రంలో ప్రస్తుతం 1.09 లక్షల మెట్రిక్ టన్నుల యూరియా అందుబాటులో ఉందని వ్యవసాయశాఖ డైరెక్టర్ ఢిల్లీరావు తెలిపారు. ప్రస్తుత ఖరీఫ్ సీజన్కు 6.22 లక్షల మెట్రిక్ టన్నులు కేటాయించగా, ప్రారంభనిల్వతో కలిపి 6.57 లక్షల మెట్రిక్ టన్నుల యూరియాను వివిధ ఏజెన్సీల నుంచి రైతులకు అందుబాటులో ఉంచగా, 5.48 లక్షల మెట్రిక్ టన్నులు మాత్రమే ఇప్పటి వరకూ విక్రయించినట్లు ఆదివారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. కంపెనీ గోదాముల్లో 4,880 మెట్రిక్ టన్నులు, హోల్ సేల్ వ్యాపారుల వద్ద 2,774 మెట్రిక్ టన్నులు, మార్క్‌ఫెడ్ గోదాముల్లో 25,523 మెట్రిక్ టన్నులు, ప్రైవేటు రిటైలర్స్ వద్ద 27,595 మెట్రిక్ టన్నులు,పిఏసిఎస్ వద్ద7,815 మెట్రిక్ టన్నులు, రైతు సేవా కేంద్రాల్లో 18,082 మెట్రిక్ టన్నులు, రవాణాలో 22,083 మెట్రిక్ టన్నులు చొప్పున మొత్తంగా 1,08,652 మెట్రిక్ టన్నులు నిల్వ ఉన్నట్లు వెల్లడించారు. గత ఖరీఫ్ సీజన్ కంటే ప్రస్తుత సీజన్లో 84,526 మెట్రిక్ టన్నుల యూరియా అధనంగా రాష్ట్రానికి కేటాయించినట్లు తెలిపారు.రాష్ట్రానికి 1.09 లక్షల మెట్రిక్ టన్నుల సరఫరా ఆగస్టుకు1.65 లక్షలమెట్రిక్ టన్నులయూరియాకు గాను 83 వేల మెట్రిక్ టన్నులు మాత్రమే రాష్ట్రానికి సరఫరా చేశారని,ఇంకా 82 వేల మెట్రిక్ టన్నులు సరఫరా చేయాల్సి ఉందన్నారు.ప్రస్తుతంక రైకల్ ఓడరేవునుంచి8,100మెట్రిక్ టన్నులు కేటాయించగా,కృష్ణా,ఏలూరు,ఎన్టీఆర్,తూర్పుగోదావరి,పశ్చిమగోదావరి,అంబేద్కర్ కోనసీమ,కాకినాడ,ఉత్తరాంధ్ర జిల్లాలకు ఆగస్టు 30 నుంచి సెప్టెంబరు7 వరకూ సరఫరాకు చర్యలు తీసుకున్నట్లు చెప్పారు.రాష్ట్రంలో ప్రస్తుతం1.09లక్షల మెట్రిక్‌టన్నుల యూరియా నిల్వఉంది.కంపెనీ గోదాములు,మార్క్‌ఫెడ్ గోదాములు,ప్రైవేటు రిటైలర్లు,రైతు సేవా కేంద్రాలు వంటి అన్ని వనరుల ద్వారా రైతులకు యూరియా అందుబాటులో ఉంది.ఈ సీజన్‌కు 6.22 లక్షల మెట్రిక్ టన్నుల యూరియా కేటాయించబడింది.ప్రారంభ నిల్వలను కలిపి రైతులకు 6.57 లక్షల మెట్రిక్ టన్నులు అందుబాటులో ఉంచారు. 5.48 లక్షల మెట్రిక్‌టన్నులు మాత్రమే విక్రయించబడ్డాయి.

## ఖైరతాబాద్ గణేశ్ వద్ద భక్తుల రద్దీ





**హైదరాబాద్,సెప్టెంబర్02:**విశ్వశాంతి మహాశక్తి గణపతిని దర్శించుకునేందుకు ఖైరతాబాద్ ప్రాంతం పుణ్యక్షేత్ర వాతావరణాన్ని సంతరించుకుంది. సోమవారం వర్కింగ్ డే అయినప్పటికీ భక్తుల రద్దీ ఏమాత్రం తగ్గలేదు. ఉదయం నుంచే మొదలైన ఈ జనసంద్రం రాత్రి అర్ధరాత్రి వరకు కొనసాగింది.ఎక్కడ చూసినా గణపతి నామస్మరణతో మైమరచిపోయిన భక్తులే కనిపించారు.సాధారణంగా వారంలో మొదటి రోజైన సోమవారం పనివేళల్లో కొంత తక్కువ రద్దీ ఉంటుందని భావించారు. కానీ గణపతి దర్శనానికి మాత్రం పరిస్థితి విరుద్ధంగా మారింది.క్యూలైన్లు ఎప్పటికప్పుడు నిండిపోవడంతో పోలీసులు భక్తులను విడతలవారీగా శీఘ్ర దర్శనం చేయించారు.అయినప్పటికీ కొద్దిసేపట్లోనే మళ్లీ కొత్తగా జనసంద్రం చేరుకోవడంతో అధికారులు ఆందోళన చెందారు.భక్తులకు పోలీసుల సూచనలు భారీగా వచ్చే జనసందోహంలో సొమ్ములు, పిల్లలు జాగ్రత్తగా చూసుకోవాలని పోలీసులు పదే పదే హెచ్చరికలు జారీ చేశారు. క్రమశిక్షణతో క్యూలలో నిలబడాలని, తొక్కిసలాటకు అవకాశం ఇవ్వవద్దని విజ్ఞప్తి చేశారు.కొంతమంది భక్తులు ఎక్కువసేపు నిలబడటంతో అస్వస్థతకు గురయ్యారు. వెంటనే వలంటీర్లు, సెక్యూరిటీ సిబ్బంది వారిని సమీపంలోని వైద్య శిబిరాలకు తరలించారు. అక్కడ వైద్యులు ప్రాథమిక చికిత్స అందించి వారిని సురక్షితంగా పంపించారు. ఈ విధంగా భక్తుల ఆరోగ్య భద్రతపై అధికారులు ప్రత్యేక శ్రద్ధ చూపుతున్నారు.చిరు వ్యాపారులకు వరంలక్షలాదిగా వచ్చే భక్తులు ఖైరతాబాద్ పరిసరాల్లో చిన్నచిన్న వ్యాపారాలకు ఊపిరిపోశారు.పలు రాష్ట్రాల నుండి వచ్చిన చిరు వ్యాపారులు తమ ఉత్పత్తులను అమ్ముకుంటూ మంచి ఆదాయం సంపాదిస్తున్నారు. భక్తులకు అవసరమైన చిన్న వస్తువులు,పూజా సామగ్రి,ఆహార పదార్థాలు అందుబాటులో ఉండటంతో వారి వ్యాపారాలు వేగంగా సాగుతున్నాయి.కోట్లు చేరే వ్యాపారం ఖైరతాబాద్ గణేశ్ వద్ద జరిగే ఈ ఉత్సవాల్లో వ్యాపారాల విలువ గణనీయంగా పెరుగుతోంది.11 రోజుల్లో దాదాపు రూ.20 కోట్ల వరకు వ్యాపారం జరుగుతుందని అంచనా వేస్తున్నారు.గణపతి ఉత్సవం భక్తులకు ఆధ్యాత్మిక అనుభూతి కలిగించడమే కాక, వ్యాపారవేత్తలకు కూడా పండుగ వాతావరణాన్ని తీసుకువస్తోంది.ప్రతి అడుగులోనూ భక్తి ఉత్సాహం >>2



## హరికృష్ణ 69వ జయంతికి ఎన్టీఆర్ భావోద్వేగ నివాళి వైరల్

**టాలీవుడ్,సెప్టెంబర్02:**తెలుగు సినిమా యువ కథానాయకుడు ఎన్టీఆర్ తన తండ్రి,దివంగత నటుడు నందమూరి హరికృష్ణ 69వ జయంతి సందర్భంగా తీవ్ర భావోద్వేగానికి లోనయ్యారు. సోషల్ మీడియాలో పోస్ట్ చేసిన ఒక హృదయస్పర్శి సందేశం అభిమానులను కదిలించింది.తన జీవితంలో తండ్రి పాత్రను వివరిస్తూ ఆయన నివాళి అర్పించారు.ఎన్టీఆర్ భావోద్వేగ పోస్ట్ హరికృష్ణను స్మరించుకుంటూ ఎన్టీఆర్ సోషల్ మీడియాలో రాసుకొచ్చారు:ఈ అస్తిత్వం మీరు.ఈ వ్యక్తిత్వం మీరు.మొక్కవోని ధైర్యంతో కొనసాగేమా ఈప్రస్థానానికి నేతృత్వం మీరు.ఆజన్మాంతం తలుచుకునే అశ్రుకణం మీరే.ఈ పోస్ట్ ప్రస్తుతం వైరల్ అవుతోంది. అభిమానులు మరియు నెటిజన్లు హరికృష్ణను గుర్తుచేసుకుంటూ కామెంట్లు పెడుతున్నారు.

## వరద మృతుల కుటుంబాలకు తెలంగాణ సర్కార్ 5 లక్షల పరిహారం




**హైదరాబాద్,సెప్టెంబర్02:**తెలంగాణలో ఇటీవల కురిసిన భారీ వర్షాల కారణంగా ఏర్పడిన వరదల వల్ల రాష్ట్రవ్యాప్తంగా తీవ్రనష్టం జరిగింది. పలు జిల్లాల్లో ఇళ్లు,పంటలు నీటమునిగాయి.ఈ నేపథ్యంలో సీఎం రేవంత్ రెడ్డి తాజా సమీక్ష నిర్వహించి,బాధితులకు సత్వర సహాయ చర్యలపై కీలక నిర్ణయాలు తీసుకున్నారు.మృతుల కుటుంబాలకు రూ.5 లక్షల పరిహారంవర్షాలు,వరదల కారణంగా ప్రాణనష్టం జరిగిన కుటుంబాలకు రాష్ట్ర ప్రభుత్వం ఆర్థికంగా తోడుగా నిలుస్తోంది.సీఎం రేవంత్ రెడ్డి ప్రకటించిన ప్రకారం,ప్రతి మృతుని కుటుంబానికి రూ.5 లక్షల పరిహారం అందించనున్నారు.అంతేకాకుండా,వరదల్లో మృతి చెందిన పశువులకు కూడా పరిహారం అందించనున్నట్టు తెలిపారు.అధికారులు అప్రమత్తంగా ఉండాలని సీఎం ఆదేశాలుమరోసారి వర్షాలు పడే అవకాశం ఉన్న నేపథ్యంలో,అధికారులు ముందస్తుగా సిద్ధంగా ఉండాలని ముఖ్యమంత్రి సూచించారు.కలెక్టర్లు తక్షణమే క్షేత్రస్థాయిలో పర్యటించి పరిస్థితిని సమీక్షించాలన్నారు.చెరువులు,ఆనకట్టలకు>>2




## ఎపిలో బార్ లైసెన్స్ కు మరో నోటిఫికేషన్

**విజయవాడ,సెప్టెంబర్02:**ఎన్టీఆర్ జిల్లాలో బార్ల కేటాయింపు తొలిదశ ముగిసింది.ఇటీవల నిర్వహించిన డ్రాలో అధికారులు మొత్తం 130 బార్లకుగాను 62 బార్లను కేటాయించారు.అధిక ఫీజులు, మద్యందు కాణాలతో పోటీకారణంగా తీసుకునేందుకు చాలా మంది వెనకడుగు వేశారు. కేవలం 62బార్ల మాత్రమే లాటరీ ద్వారాడ్రాతీశారు.మద్యం వ్యాపారులు ఒకరితో ఒకరు చేతులు కలిపి సిండికేట్ అయ్యారు.దాంతో అనుకున్నంతగా బార్ లైసెన్స్ లాటరీప్రక్రియకు >>2

## కలకలం రేపుతున్న ట్రంప్ లేటెస్ట్ వీడియో



**వాషింగ్టన్,సెప్టెంబర్02:** అమెరికా మాజీఅధ్యక్షుడు డోనాల్డ్‌ట్రంప్ ఆరోగ్యంపై గతకొంతకాలంగా ఉన్న ఆందోళనలు ఆయన తాజా ఫొటోల కారణంగా మళ్లీ చర్చనీయాంశమయ్యాయి.వైట్ హౌస్ నుంచి బయటకు వస్తున్నప్పుడు తీసిన ఆ ఫొటోలలో ట్రంప్ మునుపటి కంటే చాలా భిన్నంగా కనిపించడంతో ఈ పుకార్లకు మరింత బలంచేకూరింది.ఆయన తలపై జుట్టురాలిపోయి బట్టతల స్పష్టంగా కనిపించడం, అలాగే చేతిపై ఉన్న నల్ల మచ్చ మరింత పెద్దదిగా మారడం ఈ చర్చలకు ప్రధాన కారణాలుగా చెప్పవచ్చు. దీంతో ట్రంప్‌కు ఏదో తీవ్రమైన అనారోగ్య సమస్య ఉందని, దానికి వైద్యం జరుగుతోందని పలువురు అనుమానిస్తున్నారు.కలకలం రేపుతున్న ట్రంప్ లేటెస్ట్ వీడియో డోనాల్డ్‌ట్రంప్‌ఆరోగ్యంపై ఆందోళనగతంలో కూడా ట్రంప్ ఆరోగ్యంపై అనేక పుకార్లు వచ్చాయి.ఆయనకు తీవ్రమైన గుండెజబ్బు ఉందని, దాని కారణంగానే ఆయన బహిరంగంగా పెద్దగా కనిపించడం లేదని సోషల్ మీడియాలో చర్చ జరిగింది. కొన్ని సందర్భాలలో ఆయన నడిచేటప్పుడు బ్యాలెన్స్ కోల్పోవడం,ఉబ్బిపోయిన కళ్లు,రంగు మారిన పెదవులు వంటి లక్షణాలు కనిపించాయని పేర్కొన్నారు.ఇవి గుండె జబ్బులకు >>2

## అమెరికాలో ఉద్యోగం పోతే.. బయటపడ్డ ఆసక్తికర నిజాలు




**వాషింగ్టన్,సెప్టెంబర్02:**అమెరికాలో ఉద్యోగాలు చేస్తున్న హెచ్1బీ వీసాదారుల్లో భారతీయులు ఎక్కువ.కానీ,ఇప్పుడు వారి దృష్టి మాతృభూమి వైపు మళ్లుతోంది.కఠినమైన వీసా నిబంధనలు,ఉద్యోగ భద్రత లోపం కారణంగా చాలా మంది భారత్‌కే తిరిగి రావాలని భావిస్తున్నారు.ఇటీవల జరిగిన ఒక సర్వే ఈ వాస్తవాన్ని స్పష్టంగా చూపించింది.అజ్ఞాత కమ్యూనిటీ యాప్ బ్లైండ్ నిర్వహించిన సర్వేలో ముఖ్యమైన వివరాలు వెల్లడయ్యాయి. ఉద్యోగం కోల్పోతే మీ తదుపరి అడుగు ఏంటి?"అని అడిగిన ప్రశ్నకు 45 శాతం మంది భారత్‌కి వస్తాం అని స్పష్టంగా సమాధానం ఇచ్చారు.మరో 26 శాతం మంది ఇతర దేశానికి వెళ్తాం అన్నారు.మిగతా 29 శాతం మంది ఇంకా ఏ నిర్ణయం తీసుకోలేదు అని తెలిపారు.ఈ సమాధానాలు అమెరికాలో నెలకొన్న అనిశ్చితిని ప్రతిబింబిస్తున్నాయి.నిపుణుల విశ్లేషణ ప్రకారం,వీసా నిబంధనల కఠినతే ఈ ఆలోచనలకు కారణమని చెబుతున్నారు.అమెరికా వీడటం పై భయాలుకూడా ఉన్నాయి.భారత్‌కి రావాలని భావిస్తున్నప్పటికీ, కొంతమంది భయాలను వ్యక్తం చేశారు.25 మంది-జీతాల్లో భారీ కోతలు ఉంటాయని అనుమానం.24మంది-జీవన ప్రమాణాలు పడిపోతాయని ఆందోళన.13మంది-కుటుంబ, సాంస్కృతిక సర్దుబాట్లు కష్టమని భావన.10 మంది-తక్కువ ఉద్యోగ అవకాశాలు భయపెడుతున్నాయని చెప్పారు.అంటే, భారత్‌కి తిరిగి రావాలన్న ఆలోచన బలంగా ఉన్నా, ఆర్థిక మరియు వ్యక్తిగత సవాళ్లు వారిని కలవరపెడుతున్నాయి.అమెరికా వీసాపై ఆకర్షణ తగ్గుతుందా? సర్వేలో మరో ప్రశ్న ఆసక్తికరంగా నిలిచింది.మళ్లీ అమెరికా వర్క్ వీసాను ఎంచుకుంటారా?" అని అడగ్గా, కేవలం 35 శాతం మంది మాత్రమే అవును అన్నారు.మిగిలినవారు మాత్రం స్పష్టమైన నిరాకరణ లేదా సందేహాన్ని వ్యక్తం చేశారు.ఇది అమెరికా వీసాలపై ఆకర్షణ తగ్గిపోతున్నదనే సంకేతం. ముఖ్యంగా,ఉద్యోగ స్థిరత్వం లేమి మరియు వీసా నిబంధనల కఠినతే దీనికి ప్రధాన కారణాలుగా కనిపిస్తున్నాయి.భారత్‌కి తిరుగు ప్రయాణం -కొత్త అవకాశాల కోసం?భారత్‌లో ఇప్పుడు ఐటీ,టెక్నాలజీ రంగం వేగంగా అభివృద్ధి చెందుతోంది. గ్లోబల్ కంపెనీలు పెట్టుబడులు పెడుతున్నాయి.ఈ నేపథ్యంలో అమెరికా నుంచి తిరిగి వచ్చే వారికి కొత్త అవకాశాలు లభించే అవకాశం ఉంది.అయితే,జీవన ప్రమాణాలు మరియు జీతభత్యాలు అమెరికా స్థాయిలో ఉండవు అన్నది వాస్తవం.నిపుణుల అభిప్రాయం సాంకేతిక రంగంలో ప్రతిభ కలిగిన భారతీయులకు ప్రపంచవ్యాప్తంగా అవకాశాలు విస్తరించాయి.అమెరికా వీసాపై ఆధారపడకుండా,యూరప్, కెనడా,>>2

## సెమికాన్ ఇండియా2025ను ప్రారంభించిన ప్రధాని మోదీ



**న్యూఢిల్లీ,సెప్టెంబర్02:** భారతదేశ సెమీకండక్టర్ పర్యావరణవ్యవస్థను ఉత్ప్రేరకపరిచే లక్ష్యంతో ప్రధాని మోదీ న్యూఢిల్లీలోని యశోభూమిలో సెమికాన్ ఇండియా 2025 ను ప్రారంభించారు. అనంతరం మోదీ సీఈవోల రౌంట్ టేబుల్ సమావేశంలో పాల్గొంటారు.మూడురోజుల పాటు జరిగే ఈ సమావేశంలో పర్యావరణ వ్యవస్థను అభివృద్ధి చేయడంపై దృష్టి సారిస్తారు. సెమికాన్ ఇండియా ప్రోగ్రామ్పు రోగతి,సెమీకండక్టర్ ఫ్యాబ్,ఆధునాతన ప్యాకేజింగ్ ప్రాజెక్టులు, మౌలిక సదుపాలయ సంసిద్ధత, స్మార్ట్ తయారీ, ఆర్ అండ్ డి,కృత్రిమ మేధస్సు,పెట్టుబడి అవకాశాలు వంటివాటన్నింటి పైసమావేశంలో చర్చించనున్నారు.అంతేకాక డిజైన్‌లింక్డ్ ఇన్సెంటివ్ (డిఎల్)పథకం కిందచొరవలు,స్టార్టప్ పర్యావరణ వ్యవస్థవృద్ధి,అంతర్జాతీయ సమకారం, భారతదేశ సెమీకండక్టర్ రంగం కోసం భవిష్యత్తు రోడ్ మ్యాపు హైలైట్ చేయనున్నది.సెమికాన్ ఇండియా2025ఖిను ప్రారంభించిన ప్రధాని మోదీ48దేశాల నుంచి ప్రతినిధులు హాజరు ఈ కార్యక్రమానికి దాదాపు 48దేశాల నుంచి 2,500మందికి పైగా ప్రతినిధులు, 50మందికి పైగా ప్రపంచ నాయకులు, 350మందికి పైగా ప్రదర్శనకారులు సహా,20,750 మందికిపైగా హాజరు అయ్యారు. ఇందులో 6దేశాల రౌండేబుల్ చర్చలు, కంట్రీ పెవిలియన్లు,వర్క్ ఫోర్స్ డెవలప్ మెంట్ అండ్ స్టార్టప్ కోసం అంకితమైన పెవిలియన్లు కూడా ఉంటాయి.విశ్వవ్యాప్తంగా నిర్వహించబడే సెమికాన్ సమావేశాలు, సెమీకండక్టర్ డొమైన్లో సాంకేతిక పురోగతిని,వారి సెమీకండక్టర్ పర్యావరణ వ్యవస్థను బలోపేతం చేయడానికి వివిధ దేశాల విధానాలను గరిష్టంగా చేరుకోవడం లక్ష్యంగా పెట్టుకున్నాయి.

## ఖైరతాబాద్ గణేశ్ వద్ద భక్తుల రద్దీ

>>కనబడుతోంది. గణపతి దర్శనం కోసం ఎంత కష్టమైనా భక్తులు వెనుకాడటం లేదు. పోలీసులు, వలంటీర్లు, వైద్య సిబ్బంది సహకారంతో వాతావరణం మరింత సురక్షితంగా మారింది. ఖైరతాబాద్ గణేశ్ వద్ద భక్తి, ఆనందం కలిసిన పండుగ వాతావరణం కనిపిస్తోంది.

## కలకలం రేపుతున్న ట్రంప్ లేటెస్ట్ వీడియో

>> వాడే మందుల ప్రభావం కావచ్చని నిపుణులు చెబుతున్నారు.అలస్కాలో రష్యా అధ్యక్షుడు పుతిన్‌ను స్వాగతించేటప్పుడు కూడా ట్రంప్ తూలుతూ నడిచిన తీరు ఈ అనుమానాలకు మరింత ఆజ్యం పోసింది. అయితే, ఈ పుకార్లపై వైట్ హౌస్ గానీ,స్వయంగా ట్రంప్ గానీ ఇప్పటివరకు ఎటువంటి స్పందన ఇవ్వలేదు. ఈ మౌనం మరింత అనుమానాలకు దారితీస్తోంది.

## అమెరికాలో ఉద్యోగం పోతే

>> ఆస్ట్రేలియా వంటి దేశాలనుకూడా వారు పరిశీలిస్తున్నారని నిపుణులు సూచిస్తున్నారు.అమెరికాలో హెచ్1బీ వీసాదారులపై ఒత్తిడి పెరుగుతోంది. వీసా నిబంధనల కఠినత, ఉద్యోగ భద్రత లోపం కారణంగా భారతీయులలో పెద్ద సంఖ్యలో స్వదేశం వైపు చూపులు మళ్లుతున్నాయి. భారత్‌కే తిరిగి రావాలన్న ఆలోచన బలపడుతుండటమే కాకుండా, అమెరికా వీసాలపై ఆకర్షణ తగ్గిపోతున్నదని ఈ సర్వే స్పష్టంగా నిరూపించింది.

## ఎమ్మెల్సీ కవితపై సస్పెన్షన్, పార్టీ కఠిన నిర్ణయం

>> పెట్టేందుకు ఇప్పటికే కదలికలు మొదలుపెట్టింది. సోషల్ మీడియాలో ఆమెను అన్‌ఫాలో చేయాలని పార్టీ శ్రేణులకు సూచనలు వెళ్లినట్లు తెలుస్తోంది. పలువురు నేతలు టీవీ చర్చల్లో ఆమె వైఖరిని బహిరంగంగాతప్పుబడుతున్నారు.కొందరు ఆమె పార్టీకి మరియు ఎమ్మెల్సీ పదవికి వెంటనే రాజీనామా చేయాలని డిమాండ్ చేస్తున్నారు.మరోవైపు, హరీశ్ రావుకు మద్దతుగా పార్టీ సోషల్ మీడియా విభాగం పోస్టులు పెట్టడం గమనార్హం.ఎమ్మెల్సీ కవితపై సస్పెన్షన్, పార్టీ కఠిన నిర్ణయం కవిత భవిష్యత్ కార్యాచరణపై చర్చలు బీఆర్ఎస్ నుంచి సస్పెన్షన్ వేటు పడితే కవిత తదుపరి అడుగులు ఎలా ఉంటాయనేది రాజకీయ వర్గాల్లో ఆసక్తికరంగా మారింది. ఆమె సొంతంగా పార్టీ స్థాపించే అవకాశం ఉందని విశ్లేషకులు భావిస్తున్నారు. కొంతకాలంగా తెలంగాణ జాగృతి సంస్థను బలోపేతం చేస్తున్న ఆమె, అదే పేరుతో రాజకీయ పార్టీ ప్రకటించవచ్చని ఆమె సన్నిహితులు చెబుతున్నారు.

## తెలంగాణ సర్కారు 5 లక్షల పరిహారం

>> నష్టం జరగకుండా జాగ్రత్తలు తీసుకోవాలని స్పష్టం చేశారు.కేంద్ర నిధులపై అసంతృప్తి గత ఏడాది తెలంగాణలో వచ్చిన భారీ వర్షాల నష్టానికి కేంద్రం నుంచి నిధులు ఇప్పటికీ అందలేదని సీఎం రేవంత్ పేర్కొన్నారు.ఈ విషయాన్ని వెంటనే కేంద్ర ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్లాలని అధికారులను ఆదేశించారు.చెరువులపై సమగ్ర అధ్యయనం అవసరం హెచ్ఎండీఏ పరిధిలో ఉన్న చెరువులను వెంటనే నోటిఫై చేయాలని సీఎం సూచించారు. చెరువుల పరిరక్షణకు అవసరమైన చర్యలు తీసుకోవాలని, రాష్ట్ర వ్యాప్తంగా చెరువుల పరిస్థితిపై సమగ్ర అధ్యయనం చేపట్టాలని స్పష్టం చేశారు.ఇప్పటివరకు విపత్తు నిర్వహణ నిధుల కింద చేపట్టిన పనుల వివరాలతో కలెక్టర్లు నివేదికలను సిద్ధం చేయాలని సీఎం ఆదేశించారు. పంట నష్టంపై పూర్తి అంచనాతో కూడిన నివేదికలను తక్షణమే సమర్పించాలని తెలిపారు.ఎస్డీఆర్ఎఫ్ పనితీరుకు సీఎం ప్రశంస గత సంవత్సరం ఏర్పాటు చేసిన ఈసారి వరదల సమయంలో సమర్థంగా స్పందించిందని సీఎం రేవంత్ రెడ్డి ప్రశంసించారు.విపత్తుల సమయంలో ఇటువంటి శక్తివంతమైన బృందాల అవసరం ఎంతైనా ఉందని ఆయన హితవు పలికారు.

## కవిత ఫ్లెక్సీని దహనం చేసిన బీఆర్ఎస్ నాయకులు

**హైదరాబాద్,సెప్టెంబర్02:**నిన్న ఎమ్మెల్సీ కవిత బీఆర్ఎస్ పార్టీపై చేసిన అనుచిత వ్యాఖ్యలతో ఈరోజు ఆపార్టీ నాయకుడు,మాజీ సీఎం కేసీఆర్ కవితను పార్టీ నుంచి సస్పెండ్ చేశారు.బీఆర్ఎస్ నాయకులపై కవిత చేసిన సంచలనఆరోపణలతో ఆ వ్యాఖ్యల్ని ఖండిస్తూ హుస్నాబాద్ మల్లెచెట్టు చౌరస్తాలో ఆపార్టీ నాయకులు ఆందోళన చేశారు.హరీశ్‌రావు,కేసీఆర్లపై కవిత చేసిన వ్యాఖ్యలకు పార్టీనాయకులుమండిపడుతున్నారు. కవిత బీజేపీ నాయకులకు అమ్ముడుపోయినట్లు వారుఆరోపించారు.పార్టీ నాయకులను కించపరిచే ప్రయత్నాలను సహించబోమని వారు కవితను హెచ్చరించారు.కవిత బీఆర్ఎస్ పార్టీ నాయకులపై చేసిన అనుచిత వ్యాఖ్యలకు నిరసనగా కవితఫ్లెక్సీలను చింపుతున్నారు.కాగా త్వరలోనే కవిత కొత్త పార్టీని పెట్టబోతున్నట్లు సమాచారం.



## వినాయక నిమజ్జనంలో 2మంది మృతి, 7గురికి గాయాలు

ఇటిక్యాల మండల కేంద్రంలో ప్రతిష్ఠించిన గణనాథుని నిమజ్జనం చేసేందుకు వెళుతుండగా మార్గమధ్యంలో గణనాథుని ట్రాక్టర్ ను డీసీఎం వాహనం బలంగా ఢీకొనడంతో ఈ ప్రమాదంలో ఇద్దరు మృతి చెందిన సంఘటన ఆదివారం అర్ధరాత్రి చోటుచేసుకుంది. అలాగే మరో ఏడుగురు కు గాయాలు తగలడంతో వినాయక నిమజ్జనం విషాదాంతంగా మారడంతో ఇటిక్యాల మండల కేంద్రంలో విషాద ఛాయలు అలుముకున్నాయి. వివరాలు ఇలా ఉండగా ఇటిక్యాల ఎస్సై కే రవి కథనం మేరకు మండల కేంద్రంలోని చెన్నకేశవస్వామి ఆలయం వద్ద గణనాథుని ప్రతిష్టించగా 5 రోజులపాటు భక్తుల నుండి పూజలు అందుకున్న గణనాథుని 12 కిలోమీటర్ల దూరం ఉన్న బీచుపల్లి కృష్ణా నదిలో నిమజ్జనం చేసేందుకు ఆదివారం రాత్రి 10 గంటల సమయంలో గ్రామం నుండి బయలుదేరగా అర్ధరాత్రి సమయంలో 44వ నెంబర్ జాతీయ రహదారి కొట్టం ఇంజనీరింగ్ కాలేజీ సమీపము స్మశాన వాటిక వద్ద వెనుక నుండి హైదరాబాద్ వైపు వెళ్తున్న ఏపీ 39 వి.ఈ. 2898 గల డీసీఎం వాహనం గణనాథుని తీసుకెళ్తున్నా ట్రాక్టర్ ను డీసీఎం డ్రైవర్ అతివేగం అజాగ్రత్త వల్ల బలంగా ట్రాక్టర్ ను ఢీకొనడంతో అందులో ఉన్న జమ్మన్న (50) సంవత్సరాలు అక్కడే మృతి చెందారు. తీవ్ర గాయాలైన నరసింహుడును ( 48) అంబులెన్స్ లో చికిత్స కోసం తరలించగా మృతి చెందాడు.వినాయక నిమజ్జనంలో 2మంది మృతి, 7గురికి గాయాలు అదే ట్రాక్టర్ లో ఉన్న మరో 7గురు వ్యక్తులు జ్ఞానేశ్వర్ టీ. నరేందర్. సి.మహేందర్. కె రమేష్. బి రాముడు. కే యశ్వంత్. సి మధులకు గాయాలు కాగా అంబులెన్స్ లో వీరిని చికిత్స కోసం గద్వాల కర్నూలు ఆసుపత్రులకు తరలించినట్లు మృతుడు జమ్మన్న భార్య పార్వతమ్మ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపడుతున్నట్లు ఎస్సై కే రవి తెలిపారు.. సమాచారం అందుకున్న ఇటిక్యాల పోలీసులు సంఘటన స్థలానికి చేరుకొని రోడ్డుపై ట్రాఫిక్ ఇబ్బందులు కలగకుండా సహాయక చర్యలు చేపట్టారు.

## ఇడుపులపాయలో వైఎస్ఆర్ కు ఘన నివాళి



**విజయవాడ,సెప్టెంబర్02:**ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖరరెడ్డి 16వ వర్ధంతిని పురస్కరించుకుని రాష్ట్రవ్యాప్తంగా వైఎస్సార్సీపీ నాయకులు, కార్యకర్తలు మరియు అభిమానులు ఆయనకు ఘనంగా నివాళులర్పిస్తున్నారు. ఈ సందర్భంగా వివిధ ప్రాంతాలలో ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు.ఇడుపులపాయలో వైఎస్ఆర్ కు ఘన నివాళి వైఎస్ రాజశేఖరరెడ్డి 16వ వర్ధంతి వైఎస్సార్‌సీపీ అధినేత మరియు మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి తన కుటుంబ సభ్యులతో కలిసి ఇడుపులపాయలోని వైఎస్సార్ ఘాట్ వద్ద నివాళులర్పించారు.మత పెద్దల ఆధ్వర్యంలో జరిగిన ప్రత్యేక ప్రార్థనల్లో జగన్ దంపతులు, వైఎస్సార్ అర్ధాంగి విజయమ్మ, వైఎస్ భారతి,ఇతర కుటుంబ సభ్యులు మరియు పార్టీ నాయకులు పాల్గొన్నారు.ఈ కార్యక్రమంలో కడప ఎంపీ వైఎస్ అవినాశ్ రెడ్డి,తిరుపతి ఎంపీ గురుమూర్తి, మాజీ ఉప ముఖ్యమంత్రులు నారాయణస్వామి,అంజాద్ బాషా,మాజీ మంత్రి ఉషశ్రీ చరణ్తో పాటు పలువురు ఎమ్మెల్యేలు,మాజీ ఎమ్మెల్యేలు మరియు పార్టీ ప్రధాన కార్యదర్శులు కూడా పాల్గొని వైఎస్సార్‌కి నివాళులర్పించారు.

## అమెరికన్ టెక్ కంపెనీలు భారత్‌లో హైరింగ్ వేగం పెంచుతున్నాయి




**హైదరాబాద్,సెప్టెంబర్01:**టారిఫ్‌ల వల్ల అమెరికాభారత్ వ్యాపార సంబంధాలు కొంత గందరగోళంగా ఉన్నా,అమెరికన్ టెక్ కంపెనీలు మాత్రం భారత్‌పై దృష్టి పెడుతూనేఉన్నాయి.మెటా,అమెజాన్,ఆపిల్,మైక్రో సాఫ్ట్,గూగుల్,నెట్‌ఫ్లిక్స్ వంటి కంపెనీలు భారత్‌లో హైరింగ్‌ను పెంచుతున్నాయి.గత ఏడాదిలోనే 30వేలకుపైగా ఉద్యోగాలు ఇచ్చాయి.ఇప్పుడు అవి యాదృచ్ఛికంగా కాకుండా, అవసరమైన స్కిల్స్ ఉన్న వారినే నియమిస్తున్నాయి.ముఖ్యంగా క్లౌడ్ కంప్యూటింగ్, సైబర్ సెక్యూరిటీ వంటి రంగాల్లో రిక్రూట్‌మెంట్ ఎక్కువగా జరుగుతోంది.ఇక ఆఫీస్ విస్తరణలకూ అమెరికన్ కంపెనీలు ముందువరుసలో ఉన్నాయి.ఢిల్లీలో ఆఫీస్ పెట్టబోతోంది.హైదరాబాద్‌లో కొత్త ఆఫీస్ తీసుకుంది.కూడా బెంగళూరులో పెద్ద స్థాయిలో ఆఫీసులు ఏర్పాటు చేశాయి.దీని అర్థం ఏమిటంటే,అమెరికన్ కంపెనీలు కేవలం టాలెంట్ వాడుకోవడమే కాదు, భారత్‌లోనే తమ బేస్‌ను బలపరుస్తున్నాయి.ప్రస్తుతం ఎంట్రీ లెవెల్ జాబ్స్ తగ్గినా, మిడ్‌సీనియర్ లెవెల్ ఉద్యోగాలు పెరుగుతున్నాయి.అంటే,ఇక్కడి టాలెంట్‌ని కేవలం సపోర్ట్ పనులకే కాకుండా,కొత్త ప్రొడక్ట్స్,ఇన్నోవేషన్స్ కోసం కూడా వాడుకుంటున్నారు.దీంతో భారత్ ఇప్పుడు టాలెంట్ హబ్ మాత్రమే కాదు,ప్రొడక్ట్ ఇన్నోవేషన్ హబ్‌గా కూడా మారుతోంది.సారాంశం ఏంటంటే–భారత యువత స్కిల్స్ పెంచుకుంటే, వచ్చే సంవత్సరాల్లో గ్లోబల్ లెవెల్ అవకాశాలు మరింతగా దొరుకుతాయి

## ద్రౌపది ముర్ము కన్నడ నేర్చుకుంటామన్నారు సిద్ధరామయ్య



**హైదరాబాద్,సెప్టెంబర్01:**రాష్ట్రపతి ద్రౌపది ముర్ము కన్నడ భాష నేర్చుకోవడానికి ప్రయత్నిస్తానని ప్రకటించారు. మైసూరులోని అఖిల భారత వాక్ శ్రవణ సంస్థ (ఏఐఐఎస్‌హెచ్) వజ్రోత్సవ వేడుకల్లో సోమవారం (సెప్టెంబర్1,2025) కర్ణాటక ముఖ్యమంత్రి సిద్ధరామయ్య అడిగిన ప్రశ్నకు ఆమె ఈ విధంగా సమాధానమిచ్చారు. ఈ ఆసక్తికర సంభాషణ సభలో హర్షాతిరేకాలను రేకెత్తించింది.సిద్ధరామయ్య ప్రశ్న, రాష్ట్రపతి సమాధానం కార్యక్రమంలో సీఎం సిద్ధరామయ్య తన ప్రసంగాన్ని కన్నడలో ప్రారంభించి,రాష్ట్రపతి వైపుచూస్తూ నవ్వుతూ,మీకుకన్నడఅర్థమవుతుందా?" అని ప్రశ్నించారు. దీనికి రాష్ట్రపతి ద్రౌపది ముర్ము తన ప్రసంగంలో స్పందిస్తూ,"కన్నడ నా మాతృభాష కాకపోయినా, భారతదేశంలోని అన్ని భాషలు, సంస్కృతులు, సంప్రదాయాలంటే నాకు ఎనలేని ప్రేమ. వాటిని మనస్ఫూర్తిగా గౌరవిస్తాను. నేను తప్పకుండా కొద్ది కొద్దిగా కన్నడ నేర్చుకోవడానికి ప్రయత్నిస్తాను" అని చెప్పారు.ఈ సమాధానంతో సభలో ఉన్నవారు ఉత్సాహంగా చప్పట్లు కొట్టారు.సిద్ధరామయ్య కన్నడ ప్రోత్సాహం కర్ణాటకలో నివసించే ప్రతి ఒక్కరూ కన్నడ భాష నేర్చుకోవాలని సీఎం సిద్ధరామయ్య గతంలో పలుమార్లు సూచించారు. రాష్ట్రపతి ఈ వ్యాఖ్యలు కన్నడ భాషాభిమానులను ఆకర్షించాయి మరియు సోషల్ మీడియాలో విస్తృతంగా చర్చనీయాంశమయ్యాయి.ద్రౌపది ముర్ము కన్నడ నేర్చుకుంటామన్నారు సిద్ధరామయ్య ద్రౌపది ముర్ము కన్నడ నేర్చుకుంటామన్నారు సిద్ధరామయ్య కార్యక్రమ వివరాలు రాష్ట్రపతి ద్రౌపది ముర్ము మైసూరు విమానాశ్రయానికి చేరుకున్న సందర్భంలో గవర్నర్ థావర్‌చంద్ గెహ్లాట్, సీఎం సిద్ధరామయ్య స్వాగతం పలికారు.ఏఐఐఎస్‌హెచ్ వజ్రోత్సవ కార్యక్రమంలో కేంద్ర మంత్రి అనుప్రియా పటేల్, కర్ణాటక ఆరోగ్య శాఖ మంత్రి దినేశ్ గుండూరావు, బీజేపీ ఎంపీ యదువీర్ వాడియార్ తదితరులు పాల్గొన్నారు.ఈ సంస్థ వాక్ మరియు శ్రవణ వైకల్యాల గుర్తింపు, చికిత్స, మరియు పునరాభివృద్ధిలో కీలక పాత్ర పోషిస్తోంది.

## సహోద్యోగితో లవ్ ఎఫైర్.. ఊడిన నెస్లే సీఈవో పదవి




కొన్నిసార్లు చిన్న తప్పులకు పెద్ద శిక్షలను అనుభవించాల్సి వస్తుంది.అది మనకు తప్పుగా అనిపించకపోవచ్చు.కానీ దాని పర్యావసానం భారీ నష్టాన్నే సమకూరుస్తుంది.ఎంత ఉన్నత పదవుల్లో ఉన్నా ప్రతివారిలో ఏదో ఒక బలహీనత ఉంటుంది.ఆ బలహీనత అధికారులకు మాయని మచ్చగా మిగుల్చుతుంది. ఎందుకు ఇదంతా చెబుతున్నారని అనుకుంటునారా?ఆ సార్కు ఓ చిన్న బలహీనత ఉంది, పాపం అదే ఆయనకు ఉరిగా మారింది. పరువు పోయింది.పూర్తి వివరాల్లోకి వెళితే తన తోటి ఉద్యోగితో ఎఫైర్ నడపినందుకు సీఈవో పదవినే కోల్పోవాల్సి వచ్చింది.నెస్లే సీఈవో లారెంట్ ఫ్రీక్సే తన కిందిస్థాయి ఉద్యోగితో ఎఫైర్ నడిపించాడు.ఇంకేమి ఉంది తన ఉద్యోగాన్ని పోగొట్టుకున్నాడు.తన సబార్డినేట్తో అక్రమ సంబంధం వ్యవహారమే ఈ సీఈఓ కొంప ముంచినట్లు తెలిసింది.ఉద్యోగితో సీక్రెట్ రిలేషన్షిప్ పెట్టుకున్నట్లు రుజువు కావడంతో లలాంరెంట్ ఫ్రెక్సీని సంస్థ విధుల నుంచి తొలగించినట్లు ఈ సంస్థ తెలిపింది. ఈ వ్యవహారంపై అంతర్గత దర్యాప్తు చేపట్టిన సంస్థ ఆరోపణలు నిజమని తేలడంతో సీఈవోను ఇంటికి పంపించి వేసింది.సహోద్యోగితో లవ్ ఎఫైర్.ఊడిన నెస్లే సీఈవో పదవిసంస్థ నియమావళిని ఉల్లంఘిస్తే సహించం ఇలాంటి వ్యవహారాలు నెస్లే నిబంధనలకు వ్యతిరేకమని సంస్థ వివరించింద. సంస్థ నియమావళిని ఉల్లంఘించడం వల్లే ఫ్రెక్సీని తొలగించినట్టు నెస్లే సంస్థ స్పష్టంచేసింది. ఆయనపై ఆరోపణలు రావడంతో జరిపిన అంతర్గత దర్యాప్తులో ఫ్లెక్సీ సంబంధం గురించి నిజం అని తేలినట్లు పేర్కొంది. ఈ దర్యాప్తును సంస్థ ఛైర్యన్ పాల్ బల్కీ స్వయంగా పర్యవేక్షించినట్లు వెల్లడించింది. ఆరోపణల నేపథ్యంలో సీఈఓను తొలగించకతప్పలేదని ఛైర్మన్ పాల్ బల్కీ పేర్కొన్నారు. దీనిపై ఛైర్మన్ పాల్ బులే ప్రధాన స్వతంత్ర డైరెక్టర్ పాబ్లో ఇస్లా నేతృత్వంలో దర్యాప్తు కొనసాగుతుందని తేల్చి చెప్పింది.నేనేళ్ల పాలన వ్యవస్థలో ఎలాంటి మార్పులు ఉండవని, అన్ని పనులు యథాతథంగా కొనసాగుతాయని చెప్పారు. నైతిక విలువలు, పరిపాలనా విధానమే సంస్థకు బలమైన పునాదులని వివరించింది. తమ విలువలు కంపెనీకి బలమైన పునాదులని పాల్ బుల్కే పేర్కొన్నారు.కాగా,ఫ్రెక్సీ స్థానంలో నెస్లేసీనియండు ద్యోగిఫిలిప్‌న వ్రాటిల్‌ను నియమించనున్నారు.సుదీర్ఘకాలం పనిచేసిన లారెంట్ కాగా లారెంట్‌ఫ్రీక్సీ 1986లో నెస్లేలో చేరిసు దీర్ఘకాలం సేవలను అందిస్తున్నారు. 2024 సెప్టెంబరులోనే సీఈవోగా ఆయన బాధ్యతలు చేపట్టారు. గత కొంతకాలంగా నెస్లే ఆర్థికంగా సవాళ్లను ఎదుర్కొంటోంది.గతేడాది కంపెనీ షేరుధర దాదాపు పావువంతు పడిపోయింది.ఈ ఏడాది ప్రథమార్థంలో లాభాలు ఇకూడా 10.3 శాతం తగ్గాయి.ఈ నేపథ్యంలో కంపెనీ ప్రతిష్టకు భంగం కలిగించేలా ప్రవర్తించడం వల్లే యాజమాన్యం కంఠిన చర్యలు తీసుకున్నట్లు తెలుస్తోంది.

## కవిత వ్యాఖ్యల పై స్పందించిన కాంగ్రెస్ ఎంపీ చామల కిరణ్




**హైదరాబాద్,సెప్టెంబర్02:**తెలంగాణ రాజకీయాల్లో కాళేశ్వరం ప్రాజెక్టు మళ్లీ చర్చనీయాంశమైంది. ఈసారి తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కవిత చేసిన వ్యాఖ్యలతో కాంగ్రెస్ నేతలు విమర్శలకు దిగారు. కవిత మాటల్లోనే అవినీతి స్పష్టమైందని భువనగిరి ఎంపీచామల కిరణ్‌కుమార్‌రెడ్డి అన్నారు.మీడియాతో మాట్లాడిన చామల కిరణ్ కుమార్ రెడ్డి, కాళేశ్వరం ప్రాజెక్టు నిర్మాణంలో అవినీతి జరిగినట్లు కవిత అంగీకరించారని వ్యాఖ్యానించారు. ఆమె మాటల్లో దాగి ఉన్న నిజం స్పష్టమైందని ఆయన తెలిపారు. అసెంబ్లీలో చర్చకు ఆమోదం తెలిపిన కవిత వ్యాఖ్యలను స్వాగతిస్తున్నామని అన్నారు.చామల మాట్లాడుతూ, పీసీ ఘోష్ నివేదికలో ప్రస్తావించిన అంశాలకు కవిత పరోక్షంగా బలమిచ్చారని పేర్కొన్నారు.నివేదికలో ఉన్న ఆరోపణలు నిజమని కవిత వ్యాఖ్యలు నిర్ధారిస్తున్నాయని ఆయన అన్నారు. ఈ ప్రాజెక్టు అవినీతి కారకులు ఎవరైనా, జరిగిన కుంభకోణం మాత్రం వాస్తవమని స్పష్టం చేశారు.కేసీఆర్,హరీశ్ రావుపై ఆరోపణలు ఈ సందర్భంగా చామల కిరణ్ కుమార్ రెడ్డి, అవినీతి కాలంలో కేసీఆర్ ముఖ్యమంత్రిగా, హరీశ్ రావు మంత్రిగా ఉన్నారని గుర్తు చేశారు.కాబట్టి బాధ్యత వారిదే అని విమర్శించారు. కాళేశ్వరం ప్రాజెక్టు అవినీతి వల్లే ప్రజా ధనానికి నష్టం జరిగిందని ఆయన మండిపడ్డారు.ఇప్పటికే కవిత స్వయంగా హరీశ్ రావు కారణంగానే కేసీఆర్ పేరు అవినీతితో కలిసిందని ఆరోపించారు. అదే విషయాన్ని ఇప్పుడు చామల కిరణ్ కుమార్ రెడ్డి మళ్లీ గుర్తు చేశారు. ఈ వివాదం మరింతరగులు తున్నదని రాజకీయ పరిశీలకులు చెబుతున్నారు.కాంగ్రెస్ దృక్కోణం స్పష్టం కాంగ్రెస్ తరఫున ఈ ప్రకటనలు రావడం తెలంగాణలోని రాజకీయ వాతావరణాన్ని వేడెక్కించింది. కాళేశ్వరం ప్రాజెక్టు అవినీతిపై కాంగ్రెస్ ఎప్పటినుంచో నిలదీస్తున్నట్లు చామల వ్యాఖ్యలు మరోసారి చాటాయి. కవిత చేసిన వ్యాఖ్యలు కాంగ్రెస్ వాదనకు బలాన్నిచ్చాయని ఆయన అన్నారు.కవిత వ్యాఖ్యలు, చామల స్పందనతో కాళేశ్వరం ప్రాజెక్టుపై మరిన్ని చర్చలు జరగవచ్చని తెలుస్తోంది. అసెంబ్లీ చర్చలో కూడా ఈ అంశం ప్రధానంగా ఉండే అవకాశం ఉంది. హరీశ్ రావు, బీఆర్ఎస్ నేతలు ఎలా స్పందిస్తారో అన్నది ఇప్పుడు ప్రధాన ప్రశ్నగా మారింది.కవిత మీడియా సమావేశం తర్వాత కేసీఆర్ తన ఎర్రవల్లి ఫామ్‌హౌస్‌లో పార్టీ ముఖ్య నేతలతో అత్యవసర సమావేశం నిర్వహించారు.ఈ భేటీలో కేటీఆర్ సహా పలువురు సీనియర్ నేతలు పాల్గొన్నారు. కవితను పార్టీలో కొనసాగిస్తే ప్రతిపక్షాలకు ఆయుధమిచ్చినట్లవుతుందని,ఇది పార్టీకి తీవ్ర నష్టం కలిగిస్తుందని మెజారిటీ నేతలు కేసీఆర్‌కు సూచించినట్లు సమాచారం.ఆమెపై చర్యలు తీసుకోకపోతే భవిష్యత్తులో మరిన్ని సమస్యలు ఎదురవుతాయని వారు అభిప్రాయపడ్డారు.

## కాళేశ్వరం సీబీఐ కేసులో చంద్రబాబు పాత్రపై ఫైర్

బీఆర్ఎస్ ప్రధాన కార్యదర్శి ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ కాళేశ్వరం ప్రాజెక్టుపై సీబీఐ విచారణకు సిఫార్సు చేయడం వెనుక తెలంగాణకు వందేళ్ల పాటు నష్టం కలిగించే భారీ ఉందని తీవ్ర ఆరోపణలు చేశారు. ఈ కుట్రలో టీడీపీ అధినేత చంద్రబాబు నాయుడు పాత్ర ఉందని ఆయన సంచలన వ్యాఖ్యలు చేశారు. మేడిగడ్డ బ్యారేజీ కుంగిపోయిన ఘటన తర్వాత ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి, ఎంపీ బండి సంజయ్ ఈ ప్రాజెక్టుపై తీవ్ర విషప్రచారం చేశారని ఆయన విమర్శించారు.కాళేశ్వరం ప్రాజెక్టుపై విషప్రచారం కాళేశ్వరం ప్రాజెక్టుపై కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి రాసిన లేఖ ఆధారంగానే జాతీయ డ్యామ్ భద్రతా అథారిటీ (ఎన్‌డీఎస్‌ఏ) రంగంలోకి వచ్చిందని ప్రవీణ్ కుమార్ అన్నారు. గతంలో ఈ ప్రాజెక్టును అడ్డుకోవడానికి చంద్రబాబు నాయుడు కేసులు వేయించారని, ఆ కుట్రే ఇప్పుడు సీబీఐ విచారణ రూపంలో బయటపడిందని ఆయన ఆరోపించారు. అధికారులు ఎవరూ ఈ ప్రాజెక్టుకు మద్దతుగా మాట్లాడొద్దని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి బెదిరించారని ఆయన పేర్కొన్నారు.పీసీ ఘోష్ కమిషన్ నివేదికపై విమర్శలు రేవంత్ రెడ్డి సూచనల మేరకే పీసీ ఘోష్ కమిషన్ తన నివేదికను రూపొందించిందని, కేవలం రూ.6 కోట్లు రికవరీ చేయాలని సూచించడం హాస్యాస్పదమని ప్రవీణ్ కుమార్ అన్నారు. మేడిగడ్డ ఘటనపై జరిపిన కమిషన్,స్థానిక మహాదేవపూర్ పోలీసు స్టేషన్ హౌస్ ఆఫీసర్‌ను ఎందుకు విచారించలేదని ఆయన ప్రశ్నించారు. సిర్పూర్ కాగజ్‌నగర్ ఎమ్మెల్యే పాల్వాయి హరీశ్ బాబుపై కూడా ఆయన తీవ్ర విమర్శలు చేశారు.



ఆయన మతిభ్రమించి మాట్లాడుతున్నారని, ఆయన డాక్టరేట్‌పై అనుమానాలు ఉన్నాయని ఆరోపించారు.కాళేశ్వరం సీబీఐ కేసులో చంద్రబాబు పాత్రపై ఫైర్కాళేశ్వరం సీబీఐ కేసులో చంద్రబాబు పాత్రపై ఫైర్ తెలంగాణలో ఇతర ప్రాజెక్టులపై సీబీఐ విచారణ డిమాండ్ డీపీఆర్ లేకుండా చేపట్టిన కొడంగల్, నారాయణపేట లిఫ్ట్ ఇరిగేషన్ స్కీమ్‌లతో పాటు, ఇంటిగ్రేటెడ్ స్కూళ్ల నిర్మాణంపై సీబీఐ విచారణ జరపాలని ప్రవీణ్ కుమార్ డిమాండ్ చేశారు.ఈ ఆరోపణలు రాష్ట్ర రాజకీయాల్లో తీవ్ర చర్చకు దారితీశాయి.కాళేశ్వరం ప్రాజెక్టు సీబీఐ విచారణకు సిఫార్సు చేయడం వెనుక ఎవరి కుట్ర ఉంది? బీఆర్ఎస్ నేత ప్రవీణ్ కుమార్ ప్రకారం,ఈ సిఫార్సు వెనుక తెలంగాణకు వందేళ్ల నష్టం కలిగించే భారీ కుట్ర ఉంది, ఇందులో చంద్రబాబు నాయుడు పాత్ర ఉంది.రేవంత్ రెడ్డి సూచనల మేరకే కమిషన్ నివేదిక రూపొందించిందని, రూ.6 కోట్లు రికవరీ చేయాలని సూచించడం హాస్యాస్పదమని ప్రవీణ్ కుమార్ విమర్శించారు.

## కేసీఆర్, హరీష్ రావులపై చర్యలు తీసుకోవద్దు హైకోర్టు



**హైదరాబాద్,సెప్టెంబర్02:** ప్రస్తుతం రాష్ట్రంలో కాళేశ్వరం ప్రాజెక్టు నిర్మాణంలో అవకతవకలు జరిగాయనే టాపిక్‌రాజకీయ వేడిని పుట్టిస్తున్నది. పీసీ ఘోష్ కమిషన్ కూడా ఇదే తేల్చింది.దీంతో ఈకేసులో లోతైన దర్యాప్తు జరగాల్సిందేనంటూ తెలంగాణ ప్రభుత్వం సీబీఐకి అప్పగించింది.అంతేకాక సీబీఐ విచారణకు బీజేపీ పార్టీ కూడా సమ్మతించింది.అయితే పీసీ ఘోష్ కమిషన్ పై తెలంగాణ మాజీ సీఎం కేసీఆర్, మాజీ మంత్రి హరీష్‌రావులు హైకోర్టును ఆశ్రయించారు.వారిద్దరిపై చర్యలు తీసుకోవద్దు: హైకోర్టు పీసీ ఘోష్ కమిషన్ ఆధారంగా కేసీఆర్,హరీష్ రావులపై ఎలాంటి చర్యలు తీసుకోవద్దని నేడు తెలంగాణ హైకోర్టురాష్ట్ర ప్రభుత్వాన్ని ఆదేశించింది.అక్టోబర్ 7వతేదీన ప్రధాన పిటిషన్ విచారణ ఉన్నందున అప్పటివరకు కమిషన్ రిపోర్ట్ ఆధారంగా ఎలాంటి చర్యలు తీసుకోకుండా ఆదేశాలు ఇవ్వాలని కోరిన కేసీఆర్, హరీష్ రావు తరపు న్యాయవాదులు వాదనలు విన్నతరువాత, అక్టోబర్ 7వ తేదీన దసరా సెలవుల అనంతరం తదుపరి విచారణ ఉంటుందని హైకోర్టు న్యాయమూర్తి పేర్కొన్నారు.అప్పటివరకు కమిషన్ ఆధారంగా వారిపై ఎలాంటి చర్యలుతీసుకోవద్దని ప్రభుత్వానికి హైకోర్టు ఆదేశించింది.

## యూకేలో రోడ్డు ప్రమాదం.. ఇద్దరు తెలంగాణ యువకులు మృతి

**వాషింగ్టన్,సెప్టెంబర్02:**విద్యార్థులుగా ఉన్నత చదువుల కోసం యునైటెడ్ కింగ్‌డమ్ వెళ్లిన ఇద్దరు తెలుగు యువకులు,అక్కడ జరిగిన భయానక రోడ్డు ప్రమాదంలో ప్రాణాలు కోల్పోయారు.ఈఘటన సోమవారం తెల్లవారుజామున ఎసెక్స్ నగరంలో చోటుచేసుకుంది.మృతుల్లో ఒకరు హైదరాబాద్‌కి,మరొకరు నాదర్‌గుల్‌కు చెందినవారు.ఈ ప్రమాదంలో మరణించిన విద్యార్థులుగా హైదరాబాద్ బోడుప్పల్‌కు చెందిన రిషితేజ రాపోలు(21)మరియు నాదర్‌గుల్‌కు చెందిన తర్రె చైతన్య గుర్తించబడ్డారు.ఈ విషాద వార్త వారి కుటుంబాల్లో తీవ్ర దుఃఖాన్ని నింపింది.వారిద్దరూ గిరీలో ఉన్నత విద్య కోసం వెళ్లి అక్కడ నివసిస్తున్నారు.సరదా ట్రిప్ మారిన విషాద సంఘటనగా ఇల్‌ఫోర్డ్‌బార్కింగ్ ప్రాంతంలో నివసిస్తున్న తొమ్మిది మంది స్నేహితులు కలిసి సౌత్‌ఎండ్‌ఆన్‌సీ ప్రాంతానికి వెళ్లేందుకు కార్లలో బయలుదేరారు.వారు ప్రయాణిస్తున్న వాహనాలు ఏ130 డ్యూయల్ క్యారేజ్‌వే వద్ద రాక్‌లీస్పర్‌రౌండ్‌అబౌట్ సమీపంలో ప్రమాదానికి గురయ్యాయి.ఇల్‌ఫోర్డ్‌బార్కింగ్ ప్రాంతంలో నివసిస్తున్న తొమ్మిది మంది స్నేహితులు కలిసి సౌత్‌ఎండ్‌ఆన్‌సీ ప్రాంతానికి వెళ్లేందుకు కార్లలో బయలుదేరారు.వారు ప్రయాణిస్తున్నవాహనాలు ఏ130 డ్యూయల్ క్యారేజ్‌వే వద్ద రాక్‌లీ స్పర్ రౌండ్‌అబౌట్ సమీపంలో ప్రమాదానికి గురయ్యాయి.



